# Telephone Conversation between Foreign Secretary and Secretary General, European External Action Service, European Union

November 16, 2021

# విదేశాంగ కార్యదర్శి మరియు యూరోపియన్ యూనియన్‌కు చెందిన యూరోపియన్ విదేశీ యాక్షన్ సర్వీస్ సెక్రటరీ జనరల్ మధ్య టెలిఫోన్ సంభాషణ

నవంబర్ 16, 2021

1. యూరోపియన్ యూనియన్ (ఈయూ)కు చెందిన యూరోపియన్ విదేశీ యాక్షన్ సర్వీస్ (ఈఈఏఎస్) సెక్రటరీ జనరల్ శ్రీ స్టెఫానో శానినోతో విదేశాంగ కార్యదర్శి శ్రీ హర్ష వర్ధన్ శ్రింగ్లా టెలిఫోన్‌లో సంభాషించారు.

2. ఆఫ్ఘనిస్థాన్‌లో అభివృద్ధి కార్యకలాపాలు మరియు ప్రాధాన్యతలకు సంబంధించి భారత్ మరియు ఈయూ యొక్క ఉమ్మడి విధానాల గురించి వారు చర్చించారు. ఆఫ్ఘనిస్థాన్‌ను ఉగ్రవాదానికి స్థావరంగా ఉపయోగించుకోకుండా అడ్డుకట్ట వేయాల్సిన ఆవశ్యకత ఉందని అలాగే ఆఫ్ఘనిస్థాన్‌లో మహిళలు, పిల్లలు ఇంకా మైనారిటీల హక్కుల పరిస్థితిపై ఇరు పక్షాలు నొక్కిచెప్పాయి. ఇటీవలే నిర్వహించిన ఆఫ్ఘనిస్థాన్‌పై ఢిల్లీ ప్రాంతీయ భద్రతా చర్చలు అలాగే ఢిల్లీ తీర్మానం గురించి కూడా చర్చించారు.

3. మయన్మార్‌లో పరిణామాలపై కూడా విదేశాంగ కార్యదర్శి మరియు సెక్రటరీ జనరల్ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. బెలారస్-పోలండ్ సరిహద్దు వద్ద ప్రస్తుత పరిస్థితిని కూడా వారు చర్చించారు. పరిస్థితులు మరింత దిగజారకుండా చూడటంతో పాటు సాధ్యమైనంత త్వరగా పరిష్కారాన్ని కనుగొనాల్సిన ఆవశ్యకత ఉందని ఇరు పక్షాలు అంగీకరించాయి.

4. పరస్పర ప్రయోజనం కలిగిన అంశాలపై విదేశాంగ కార్యదర్శి మరియు సెక్రటరీ జనరల్ స్థాయిలో క్రమం తప్పకుండా చర్చలను కొనసాగించడానికి అంగీకారం కుదిరింది.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 16, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.